ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :107 బుధవారం ఫిబ్రవరి 11 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## సీఎం చంద్రబాబుకు... పెద్దజీయర్ స్వామి లేఖ



●కల్తీ నెయ్యితో ప్రసాదం కొనసాగించడం మహా అపచారం

●భక్తుల ఆత్మవిశ్వాసానికి భంగం ధర్మానికి విరుద్ధం

●బాధ్యతారాహిత్యంపై తీవ్ర ఆక్షేపణ

తిరుపతి, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం నేపథ్యంలో పెద్దజీయర్ స్వామి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాసి సంచలన వ్యాఖ్యలు చేశారు. నెయ్యి కల్తీ అని తెలిసినప్పటికీ ప్రసాద తయారీలో దానిని కొనసాగించడం మహా అపచారమని స్పష్టంగా పేర్కొన్నారు.కోట్లాది మంది భక్తుల ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డూ విషయంలో ఇటువంటి నిర్లక్ష్యం ధర్మానికి విరుద్ధమని పెద్దజీయర్ స్వామి లేఖలో పేర్కొన్నారు. ఇది అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్యగా అభివర్ణిస్తూ, భక్తుల విశ్వాసంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. లడ్డూ ప్రసాదం కేవలం ఆహార పదార్థం మాత్రమే కాదని, అది భక్తుల నమ్మకం, సంప్రదాయం, ఆధ్యాత్మిక భావనలతో ముడిపడి ఉందని లేఖలో వివరించారు. అలాంటి పవిత్ర ప్రసాదంలో కల్తీ అంశం బయటపడటం బాధాకరమని, దీనిపై స్పష్టమైన చర్యలు అవసరమని సూచించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దజీయర్ స్వామి లేఖలో కోరినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా కట్టుదిట్ట మైన వ్యవస్థ అమలు చేయాలని, భక్తుల విశ్వాసా న్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని లేఖలో స్పష్టం చేశారు.



## ఆక్రమణలపై ఉక్కుపాదం...



▢రూ.1511 కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్

▢నగరం నలువైపులా ఆక్రమణలపై ఉక్కుపాదం

▢చెరువులు, పార్కులు కాపాడిన భారీ ఆపరేషన్



2

## హైదరాబాద్‌లో... స్వల్ప భూ ప్రకంపనలు



2

◆గాజులరామారంమెట్‌ఖాన్‌గూడాలో కంపించిన భూమి

◆భయంతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు

## కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

-2026 మహా శివరాత్రి సందర్భంగా ఘనంగా బ్రహ్మోత్సవాలు

-మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో సీఎం వద్దకు ప్రతినిధుల బృందం

-ప్రత్యేక ఆశీర్వచనలు అందించిన ఆలయ అర్చకులు

2



## సదాశివపేటలో డబ్బుల పంపిణీ కలకలం

+వృద్ధులు, పేదలకు నగదు పంచిన జగ్గారెడ్డి

+ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు



2

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

○రాష్ట్ర ప్రాజెక్టులు ... కేంద్ర నిధులపై చర్చ

2

## తప్పుడు జీఎస్‌డీపీ గణాంకాలతో ప్రజలను మోసం చేస్తున్నారు జగన్



2

■ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ వాదనలకు కాగ్ లెక్కలే సాక్ష్యం

■పన్నుల రాబడిలో ఏపీ 22వ స్థానం

'22వ ర్యాంక్ విజన్' అంటూ ఎద్దేవా

# ఆక్రమణలపై ఉక్కుపాదం...

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, (మనప్రజాప్రతినిధి ): నగరంలో ఆక్రమణలపై హైడ్రా తీవ్రంగా చర్యలు చేపడుతోంది. మంగళవారం ఒక్కరోజే నగరం నలువైపులా నాలుగు ప్రాంతాల్లో భారీ ఆపరేషన్లు నిర్వహించి చెరువులు, పార్కులను కాపాడింది. ఈ ఆపరేషన్ల ద్వారా సుమారు రూ.1511 కోట్ల విలువైన భూమిని రక్షించినట్లు అంచనా వేస్తున్నారు. ఆక్రమణలు తొలగించిన వెంటనే ఆయా ప్రాంతాల్లో హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. కొండాపూర్‌లో శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంమదీనాగూడ రోడ్డు మార్గంలో ఉన్న 4 ఎకరాల జంగం కుంటను హైడ్రా కాపాడింది. చెరువును పూడ్చేసి మట్టి పోసి ప్లాట్లుగా విక్రయించేందుకు సిద్ధమైన కబ్జాదారుల ప్రయత్నాలను అడ్డుకుంది. ఇటీవల మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా రెవెన్యూ అధికారులతో కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించిన హైడ్రా, ఇది చెరువేనని నిర్ధారించింది. కబ్జాదారులపై కేసులు నమోదు చేయగా, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.700 కోట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలంలోని అల్వాల్ కొత్త చెరువులో 8 ఎకరాల మేర జరిగిన ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్లాస్టిక్ కంప్రెసివ్ యూనిట్, వ్యర్థాల సేకరణ, తాత్కాలిక షెడ్డులు ఏర్పాటు చేసి చెరువును కలుషితం చేస్తున్నారన్న ఫిర్యాదులపై చర్యలు చేపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన షెడ్డులు, నిర్మాణాలను పూర్తిగా తొలగించింది. ఇక పార్కుల పరిరక్షణలో భాగంగా రెండు ప్రాంతాల్లో కలిపి సుమారు 1100 గజాల మేర పార్కు స్థలాలను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం సాహేబ్‌నగర్ కలాన్ పరిధిలోని జక్కిడి నగర్ కాలనీలో 650 గజాల పార్కు స్థలాన్ని ఆక్రమణల నుంచి విముక్తి చేసి ఫెన్సింగ్ వేసింది. అలాగే మల్కాజిగిరి జోన్, మౌలాలి సర్కిల్ పరిధిలోని కాకతీయ నగర్ రాధాకృష్ణ హౌసింగ్ కాలనీలో జీహెచ్‌ఎంసీకి గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చిన 450 గజాల పార్కు స్థలాన్ని కూడా హైడ్రా కాపాడింది. పార్కులు, చెరువులను చెరపట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా స్పష్టం చేసింది. నగరంలోని ప్రభుత్వ భూములు, జలాశయాలు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను రక్షించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి ): హైదరాబాద్‌లో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఉదయం సుమారు 10:10 గంటల సమయంలో గాజులరామారం పరిధిలోని మెట్‌ఖాన్‌గూడా ప్రాంతంలో భూమి కంపించినట్లు శబ్దం వినిపించిందని చెప్పారు. ఈ ఘటనతో పలు గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లలో నివసిస్తున్న ప్రజలు భయంతో ఒక్కసారిగా బయటికి పరుగులు తీశారు. కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొనగా, పిల్లలు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భూమి కంపించిన శబ్దం భూకంపం కారణంగానా లేక ఇతర పేలుడు పదార్థాల వల్లనో అన్న విషయంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. భూ ప్రకంపనలపై స్పష్టత రావాల్సి ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు.

# సదాశివపేటలో డబ్బుల పంపిణీ కలకలం

మెదటి పేజీ తరువాయి



సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి ): సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఘటన కలకలం రేపింది. సదాశివపేటలోని చాంద్ భాయ్ హోటల్ సమీపంలో వృద్ధులు, పేదలకు నగదు పంపిణీ చేసినట్లు ఆరోపణలతో జగ్గారెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. బైక్‌పై తిరుగుతూ ప్రజలకు డబ్బులు పంచుతున్నాడని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే హోటల్ వద్దకు చేరుకుని జగ్గారెడ్డిని అక్కడి నుంచి పంపించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు పంపిణీ చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై జగ్గారెడ్డిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

మెదటి పేజీ తరువాయి



కీసరగుట్ట, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న “కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026”కు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి అధికారికంగా ఆహ్వానం అందజేశారు. ఈ వేడుకలు కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ కలిసి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మోత్సవాల వివరాలు, ఏర్పాట్లపై సంక్షిప్తంగా వివరణ ఇచ్చారు. మహా శివరాత్రి సందర్భంగా లక్షలాది భక్తులు కీసరగుట్టకు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో భద్రత, సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన వసతుల కల్పనపై ప్రభుత్వం సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి ప్రత్యేక ఆశీర్వచనలు అందించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతి యుతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించినట్లు అధికారులు తెలిపారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

మెదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అనంతరం సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కూడా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్రం నుంచి అందాల్సిన నిధులు, ఆర్థిక సహకారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర మంత్రులతో జరిగిన ఈ సమావేశాలు రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టుల పురోగతికి, కేంద్రరాష్ట్ర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# తప్పుడు జీఎస్‌డీపీ గణాంకాలతో ప్రజలను మోసం చేస్తున్నారు జగన్

మెదటి పేజీ తరువాయి



అమరావతి, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే భ్రమ కల్పించేందుకే అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 202526లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పడాన్ని జగన్ తప్పుబట్టారు. ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇవి ఏ స్వతంత్ర సంస్థ ఇచ్చిన లెక్కలు కావని, కేవలం నారా చంద్రబాబు నాయుడు కార్యాలయంలో సృష్టించిన గణాంకాలేనని విమర్శించారు. ప్రభుత్వం చెబుతున్న వృద్ధి నిజమైతే పన్నుల రాబడిలోనూ అదే స్థాయి పెరుగుదల కనిపించాల్సి ఉంటుందని జగన్ అన్నారు. కానీ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలలకు విడుదల చేసిన లెక్కలు ప్రభుత్వ బూటకపు ప్రచారాన్ని బట్టబయలు చేశాయని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి సగటున కేవలం 1.97 శాతంగా మాత్రమే ఉందని, ఇది దిగ్భ్రాంతికరమన్నారు. “11 శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి సాధిస్తున్న రాష్ట్రంలో పన్నుల రాబడి 2 శాతం లోపు ఎలా ఉంటుంది?” అని ప్రశ్నిస్తూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో దేశంలోని 23 రాష్ట్రాల పన్నుల రాబడి వృద్ధిపై కాగ్ విడుదల చేసిన గణాంకాలను ప్రస్తావించిన జగన్, ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటన్నారు. ఇదే చంద్రబాబు ‘22వ ర్యాంక్ విజన్’ అంటూ సెటైర్లు వేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ మొదటి స్థానంలో ఉందంటే అది అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపులు, తప్పుడు ప్రచారంలో మాత్రమేనని జగన్ తీవ్రంగా విమర్శించారు.

# తిరుమల శ్రీవారి సన్నిధికి చేరిన బండ్ల గణేష్ సంకల్ప యాత్ర

-23 రోజుల్లో 535 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి
-టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో భేటీ



తిరుమల, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టిన సంకల్ప యాత్ర విజయవంతంగా పూర్తైంది. 23 రోజుల పాటు సుమారు 535 కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర నేడు తిరుమల శ్రీవారి సన్నిధికి చేరడంతో ముగిసింది. శ్రీవారి దర్శనంతో పాటు యాత్ర పూర్తి కావడం పట్ల భక్తుల్లో ప్రత్యేక స్పందన కనిపించింది. తిరుమల చేరుకున్న అనంతరం బండ్ల గణేష్, తిరుమలలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాత్ర వివరాలు, తన సంకల్ప భావనను ఆయన చైర్మన్‌కు వివరించినట్లు సమాచారం. ఈ భేటీలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బండ్ల గణేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. భక్తి, సంకల్పంతో సాగిన ఈ పాదయాత్ర ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు. శ్రీవారి కృపతో యాత్ర సాఫీగా పూర్తవడం ఆనందకరమని తెలిపారు.తిరుమల శ్రీవారి దర్శనంతో యాత్ర ముగియడంతో బండ్ల గణేష్ భక్తి భావం, సంకల్ప శక్తిపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ పాదయాత్ర ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు

# బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ దేవతకు విశేష పూజలు.....



ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం: ఈరోజు శ్రీ పరిశ్ర మమేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రామ దేవత ఏకారమ్మ కు అభిషేకం జరిగినది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా జరగాలని అమ్మవారి ఆశీస్సులు కూడా తీసుకున్నారు ఈ పూజలో ఉభయదారులు సునీల్ కిషోర్ వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు మరియు ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు . ఈవో రామచంద్ర రెడ్డి.బోర్డ్ మెంబర్లు భక్తులు ఆలయ అర్చకులు అదేవిధంగా గ్రామ ప్రజలుభారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటుతోనే సమాజ మార్పు...



మనప్రజాప్రతినిధి/సూర్యాపేట ఫిబ్రవరి: ఓటుతోనే సమాజంలో అన్ని రంగాల్లో మార్పు సాధ్యమవుతుందని డీడ్ అధ్యక్షుడు గండమల్ల ప్రభుదాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట కోదాడ హుజూర్నగర్ నేరేడుచర్ల లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లంతా మద్యానికి డబ్బులకు అమ్ముడుపోకుండా తమ యొక్క ఓటుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కోరారు ఓటింగ్ శాతం పెరిగినప్పుడు మాత్రమే నిజాయితీగల నాయకున్ని ఎన్నుకోవచ్చని ఆయన తెలిపారు ఎన్నికల్లో ఎక్కువ శాతం పేద మధ్యతరగతి వారు మాత్రమే ఓటు హక్కు ఎక్కువ మంది ఉపయోగించుకుంటున్నారని ఉన్నత స్థాయిలో ఉన్న వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

# విషాద ఘటన....

◆బైక్‌పై 10 కిలోమీటర్లు మృతదేహం తరలింపు
◆అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి
◆రూ.2000 ఆటో కిరాయి చెల్లించలేక హృదయవిదారక దృశ్యం





బాపట్ల జిల్లా, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): బాపట్ల జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. కర్లపాలెం మండలం చింతాయపాలెంకు చెందిన నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందగా, ఆయన మృతదేహాన్ని బైక్‌పైనే సుమారు 10 కిలోమీటర్లు తరలించాల్సిన దుస్థితి ఏర్పడింది. అస్వస్థతకు గురైన నాగేశ్వరరావును బంధువులు బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ అంబులెన్స్‌ల కోసం ప్రయత్నించినా అవి అందుబాటులోకి రాలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. ప్రైవేట్ ఆటోలో మృత దేహాన్ని తరలించేందుకు రూ.2000 కిరాయి అడగడంతో, ఆ మొత్తం చెల్లించే పరిస్థితి లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చివరకు మరో మార్గం లేక మృతదేహాన్ని బైక్‌పైనే చింతాయపాలెం గ్రామానికి తరలించారు. ఈ ఘటన ప్రభుత్వ వైద్య, అత్యవసర సేవల వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడం పేద కుటుంబాలకు ఎంతటి వేదనను మిగులుస్తుందో ఈ ఘటన కళ్లకు కట్టినట్లు చూపించింది. బాధిత కుటుంబానికి తక్షణమే సహాయం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తే ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహిం చేందుకు సిద్ధ మవుతున్న పోలీస్ సిబ్బంది యొూక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం



మున్సిపాలిటీ సంబం దించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు.అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాలన్నారు.శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని,అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు.ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.అడిషనల్ డీసీపీలు -04 ఏసీపీలు -08 సిఐలు - 25ఎస్సైలు - 80పోలీస్ సిబ్బంది -975కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ తిరుపతి రెడ్డి, నర్సయ్య, రూరల్ డివిజన్, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరగాలి




మనప్రజాప్రతినిధి//ఖమ్మంజిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంసమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా&ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు.వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొూక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసు కోవాలని స్పష్టంచేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బి ఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం:జనసేన మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మికి ఆహ్వానంఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులు........ రేణిగుంట: శ్రీకాళహస్తిలో జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రేణిగుంట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, ఐటీ వింగ్ నాయకులు దీన్ దయాల్ కు శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆహ్వాన పత్రికను పంపారు. మంగళవారం రేణిగుంట పట్టణంలో కార్యాలయం నందు వేద పండితుల ఆశీర్వచనాలతో శ్రీకాళహస్తీశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, ఐటి వింగ్ నాయకులు దీన్ దయాల్ మండల పట్టణ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలు అందజేసిన ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటామని జనసేన పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అనురాధ, పార్ధ, రమేష్ రెడ్డి, మునికృష్ణ, తోట ముఖేష్, వార్డ్ మెంబర్ మహబూబ్ బాషా, తిలక్, కుమార్, సతీష్, చెందిలి గోవర్ధన్, ఆసాది నవీన్, శ్రీనివాసులు, నాదముని బసవ పున్నయ్య, సారధి, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మె ప్రతి కార్మికులు పాల్గొనాలి



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం:ఈరోజు ఏర్పేడు గ్రామంలో సిఐటియు మరియు రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ జరగనున్న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెకు అందరూ హాజరుకావాలని కోరుతూ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో వివిధ పారిశ్రామికవాడలో పనిచేస్తున్న కార్మికులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అంగన్వాడీలు ఆశా వర్కర్లు రైతులు రైతు కూలీలు ఉపాధి హామీ కూలీలు అందరూ తప్పనిసరిగా ఈ లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా కాళహస్తి పి ఆర్ గెస్ట్ హౌస్ వద్ద 9 గంటలకు హాజరు కావాలని అందరిని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సమ్మెకు అన్ని వర్గాల మద్దతును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రాంబాబు రైతు సంఘం జిల్లా నాయకులు రంగయ్య. వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు

## చేర్యాలలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సిపి రష్మీ పెరుమాళ్



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :జనగామ నియోజకవర్గం, చేర్యాల మున్సిపాలిటీలో బుధవారం జరగనున్న ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు. పోలింగ్ కోసం సిబ్బంది, భద్రతా ఏర్పాట్లపై మంగళవారం ఆమె సమీక్ష నిర్వహించారు. పోలింగ్ సిబ్బంది మంగళవారం సాయంత్రం నాటికి కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికలు ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా స్ట్రాంగ్ రూములకు తరలించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరగనున్న కేంద్రాన్ని ముందుగానే పోలీస్ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రచార గడువు ముగిసిన నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టే కార్యక్రమాలు చేపట్టరాదని ఆలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు ఎన్నికల నిర్వహణ కోసం ఇరవై నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా,ముగ్గురు రూట్ అధికారులు,ముగ్గురు జోనల్ అధికారులు, ఆరుగురు రిటర్నింగ్ అధికారులను నియమించారు.భద్రత కోసం ఇద్దరు డీఎస్పీలు,ఐదుగురు సీఐలు,ఎనమిది మంది ఎస్సైలు సహా మొత్తం నూట ముప్పై మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్ కి ఘన సత్కారం చేసిన. నాయి బ్రాహ్మణ సంఘం



ప్రజా ప్రతినిధి శ్రీ కాళహస్తి నియోజక వర్గం:మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు రెడ్డివారి గురువారెడ్డి ని .శ్రీకాళహస్తి లోని వారి కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీకాళహస్తి పుష్పగుచ్చాలు అందజేశారు.కోవా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘః అధ్యక్షులు కొత్తపట్నం మహేంద్ర సభ్యులు సి వెంకట ముని పి సుబ్రహ్మణ్యం కే మురళి అదేవిధంగా తిరుపతికి చెందిన జై చంద్ర నరేష్ సత్కరించారు.

## భక్తకన్నప్ప ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం:శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా నేడు మొదటి రోజు ప్రథమ శివభక్తుడు అయిన భక్త కన్నప్ప ధ్వజారోహణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి .శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు కొట్టె సాయి ధర్మకర్తల మండలి సభ్యులు,దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపి రెడ్డి మరియు ఆలయ అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది

# ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా క్రమశిక్షణతో వ్యవహరించాలి








మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:సూర్యాపేట టౌన్ నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.ఫిబ్రవరి 11వ తేదిన జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని త్రివేణి పంక్షన్ హాల్ నందు విధులు నిర్వహణపై పోలీసు సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. ఎన్నికల సామాగ్రి తరలించడంలో రూట్ మొబైల్ పోలీసు సిబ్బంది విధులు ముఖ్యమైనవి అన్నారు ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పిస్తూ పోలింగ్ సామగ్రిని పోలింగ్ బూత్ లకు చేర్చడం, స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడంలో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, ఇబ్బందులు వచ్చినా, ఎవరైనా గొడవలు పడినా, గుంపులుగా చేరినా సంభందిత స్త్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి, రూట్ మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, రామారావు, శివకుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై లు, ఏఎస్సై లు, సిబ్బంది . పాల్గొన్నారు

# లైన్‌మన్ సంపత్‌ను సస్పెండ్ చేయాలి

**-రైతుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు**

**-ఏఈకి రైతుల లిఖితపూర్వక ఫిర్యాదు**



మనప్రజాప్రతినిధి//,చేర్యాల, జనగామ: జనగామ నియోజక వర్గం,కొమురవెల్లి మండలం తపస్పల్లి గ్రామంలో జూనియర్ లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న బొంగోని సంపత్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామ సర్పంచ్ పుట్ట కనకరాజు,ఉపసర్పంచ్ నర్సింలు,వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు కొమురవెల్లి మండల విద్యుత్ శాఖ ఏఈకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. లైన్‌మన్ సంపత్ రైతుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని,పని చేయకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.ఎల కనకయ్య అనే రైతు తన వద్ద ఐదు వేల రూపాయలు తీసుకుని పనులు చేయలేదని గ్రామసభలో వాపోయారు.అలాగే వార్డు సభ్యురాలు కొండపాక లచ్చవ్వ నుంచి ఏజీఎల్ కనెక్షన్ పేరుతో ఏడు వేల రూపాయలు తీసుకుని డీడీ కట్టలేదని తెలిపారు.హైదరాబాద్‌కు చెందిన ఫరహాదు అనే వ్యక్తి మాట్లాడుతూ,మీటర్ ఇప్పిస్తానని సంపత్, సర్పంచ్ పుట్ట కనకరాజు కలిసి పద్నాలుగు వేల రూపాయలు తీసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంపత్‌ను వెంటనే విధుల నుంచి తొలగించి,తపస్పల్లికి మరో లైన్‌మన్‌ను నియమించాలని ఏఈను గ్రామ ప్రజాప్రతినిధులు కోరారు.

# నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం

**-పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం**

**-2026 ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**


**-సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం : జనగామ నియోజకవర్గం,ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రకాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి కార్మిక వర్గాన్ని కోరారు ఈరోజు చేర్యాల మండలంలోని చుంచనకోట వీరన్నపేట గ్రామాలలో సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక రకాలుగా పనిచేస్తున్నటు వంటి అమాలి కార్మికులు భవనిర్మాణ కార్మికులు గ్రామపం చాయతీ బీడీ ఉపాధి హామీ కూలీలు ఆశా వర్కర్లు అంగన్వాడి మధ్యాహ్న భోజనం కార్మికులు పెద్ద ఎత్తున కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు ఎండ కట్టడానికి అలాగే నాలుగు లేబర్ కోడ్ ల బిల్లు రద్దు చేయాలని,పోరాడి సాధించుకున్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న ఎనమిది గంటల పని విధానాన్ని, కనీస వేతన చట్టాలను రద్దుచేసి బడా కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానా లు ఉన్నాయని ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్ప ఉందని వారికి లాభాలు వచ్చే విధంగా ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాటం చేయాలని అందులో భాగంగానే ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె లో అన్ని రకాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా మనం నిరసన తెలియజేసి సమ్మెను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్,నాయకులు శిర్ల నర్సింలు,లింగయ్య, మల్లయ్య, శంకర్, చంద్రం,కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు....



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 5 స్క్రీన్లు ఏర్పాటు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారిణి ఖమ్మం మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ మాట్లాడుతూలి జిల్లాలో 5 మున్సిపాలిటీలకు సంబంధించి మొత్తం 117 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మున్సిపాలిటీకి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో 5 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో డిఆర్ఓ వెంట జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, టెక్నీకల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు,అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# మునిసిపల్ ఎన్నికలు సాఫీగా ప్రశాంతంగా జరగాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఈ నెల 11వ తేదీన జరగనున్న కల్లూరు మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేబట్టిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.ఈ ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరువుతున్న పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్త్ నిర్వహణపై దిశానిర్దేశం చేశారన్నారు. ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడా అక్రమాలు జరగకుండా చూడాలని, ఓటర్ల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం పోలీసులు ఎన్నికల విధులను కఠినంగా నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏవరు కూడ ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలని, ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చూడాలని అన్నారు.పోలింగ్ తరువాత బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే క్రమంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఈ నెల 13 వ తేదీన కౌంటింగ్ వుండడంతో అప్పటి వరకు బందోబస్తు వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనంతరం కల్లూరు లోని పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

# నాయుడుపేట మున్సిపాలిటీ తుమ్మూరు వార్డులో 'డే విత్ తుడా చైర్మన్



ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా :ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి గడపకూ పాలనను తీసుకువెళ్లడమే మా లక్ష్యం. తుడా పరిధిలోని ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే ప్రసక్తే లేదు. తుడా చైర్మన్ .తో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన డే విత్ తుడా చైర్మన్'లికార్యక్రమంలో భాగంగా, తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి



.సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ సంయుక్తంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ తుమ్మూరు వార్డులో పర్యటించారు. తుమ్మూరు వార్డులోని వీధి వీధిన పర్యటించిన చైర్మన్ మరియు ఎమ్మెల్యే గారు స్థానిక నివాసితులతో నేరుగా మాట్లాడారు.డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మరియు వీధి దీపాల పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు వార్డులో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్ల గురించి, పారిశుద్ధ్య లోపాల గురించి స్థానికులు వారి దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తుడా నిధులతో వార్డులో చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టుల గురించి ఎమ్మెల్యే విజయశ్రీ తో చర్చించారు. పార్కుల అభివృద్ధి మరియు పచ్చదనాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తుడా ఇంజనీరింగ్ విభాగం ప్రతినిధులు, స్థానిక వార్డు కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి**
**-ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



(మనప్రజాప్రతినిధి )//సూర్యాపేట:జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుం దని తెలిపారు నేడు ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు,



లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాల న్నారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు.వీరి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు కమిషనర్

(మనప్రజాప్రతినిది)// సూర్యాపేట ఫిబ్రవరి 10: సూర్యాపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు సూర్యాపేటలో మొత్తం 48 వార్డులు మొత్తం పోలింగ్ స్టేషన్లు-165 సమస్యత్మక బూతులు63 గా గుర్తించాం అన్నారు మొత్తం ఎన్నికల పోలింగ్ సిబ్బంది...పి ఓ లు 165.ఏ పి ఓ లు-165.ఓపిలు బూత్ కు 3 ముగ్గురు చొప్పున495 మైక్రో అబ్ జర్ వర్లు బూత్ ఒక్కంటికి 165.వీరితో పాటు మున్సిపల్ వార్డు అధికారి, బియల్ ఓ, పోలీస్, ఆశా వర్కర్ ఉండును16 మంది రూట్ ఆఫీసర్లు 40 మంది ఆర్వో, ఏ ఆర్వో ల తో పాటు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల పనులలో నిమగ్నం అయ్యారని తెలియజేశారు..



# మాదాపూర్‌లో లంచం కేసు

**- సబ్ ఇన్‌స్పెక్టర్ గండ్ర వినయ్ అరెస్ట్**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ గండ్ర వినయ్ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కేసు నంబర్ 2202/2025లో జారీ చేసిన నోటీసుల ప్రతులు ఇవ్వడం, భవిష్యత్తులో అరెస్ట్ చేయకుండా చూడటం పేరుతో ఫిర్యాదుదారుడి నుంచి రూ.50 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించిన సమయంలో అధికారులు దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు.ఈ ఘటనపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని అవినీతి నిరోధక శాఖ విజ్ఞప్తి చేసింది. లంచం డిమాండ్ చేసిన ఏ ప్రభుత్వ సేవకుడిపై అయినా చర్యలు తీసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని, అలాగే వాట్సాప్ నంబర్ 9440446106, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారులు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.




# మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు కల్లూరు ఏసీపీ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:కల్లూరు ఎసిపి కార్యాలయం ఖమ్మంసత్తుపల్లిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క విధులు, విధివిధానాలు అవగాహన కార్యక్రమం సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లూరు ఏసీపీ మాట్లాడుతూ.. నిష్పక్షపాత ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలు ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలనిసూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాలు ప్రకటించే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రశాంతమైన వాతావరణం కల్పించాలన్నారు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీ హరి పాల్గొన్నారు.




# కృష్ణా జలాల దోపిడీపై ప్రభుత్వ వైఫల్యంహరీష్ రావు

**- ఏపీ 80 శాతం నీళ్లు వినియోగం**
**- కేఆర్ఎంబీ లేఖలపై స్పందన కరవు**
**- తెలంగాణ అవసరాలపై నిర్లక్ష్యం**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి):కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ అప్పనంగా తీసుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు చెబుతున్నానన్నారు.ఇండెంట్‌లు లేవు, బోర్డు అనుమతులు లేవు అయినా ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను వినియోగిస్తోందని అన్నారు. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు రాసిన లేఖను ప్రస్తావిస్తూ, తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం ఏపీ వాటాను ఇప్పటికే దాటి, జనవరి 29 నాటికి 664 టీఎంసీలు అంటే సుమారు 80 శాతం నీటిని వినియోగించిందని చెప్పారు. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.జనవరి 28న బోర్డుకు లేఖ రాసి తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి ఏపీ నీటి దోపిడీని ఆపాలని కోరిన ఈఎన్‌సీ, మూడు రోజుల్లోనే రిటైర్ అయ్యారని తెలిపారు. ఆయన రిటైర్మెంట్ తర్వాత వారం రోజుల పాటు కీలక పోస్టును ఖాళీగా ఉంచడం వెనుక ఉద్దేశం ఏమిటని హరీష్ రావు నిలదీశారు. బోర్డు సభ్యుడే ఖాళీగా ఉండగా రాష్ట్ర ప్రయోజనాలు ఎలా కాపాడతారని ప్రశ్నించారు.ఈ వాటర్ ఇయర్‌లో తెలంగాణకు తాత్కాలికంగా 34 శాతం నీటి వినియోగ హక్కు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు కేవలం 20 శాతం మాత్రమే వినియోగించుకున్నామని చెప్పారు. రోజుకు ఇప్పటికీ ఏపీ 1.5 టీఎంసీల నీటిని తరలించుకుపోతుంటే ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు ఉత్తరాలు రాయడం తప్ప మరేమీ చేయడం లేదని విమర్శించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలిపోతున్నా ప్రభుత్వం కళ్లు మూసుకుందని మండిపడ్డారు.వేసవి సమీపిస్తున్న తరుణంలో మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటలు, పారిశ్రామిక అవసరాలకు నీరు అవసరమని గుర్తుచేశారు. తెలంగాణ అవసరాలను పక్కనపెట్టి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ హయాంలో కృష్ణా జలాల వినియోగం అత్యల్ప స్థాయికి పడిపోయిందని, ఇది ముఖ్యమంత్రి వైఫల్యానికి నిదర్శనమని హరీష్ రావు తీవ్రంగా వ్యాఖ్యానించారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం లాభాల బాటలోకి వచ్చింది

**- కేంద్ర ఉక్కు మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ**
**- కేంద్రరాష్ట్ర సహకారంతో కర్మాగార పునరుజ్జీవనం**
**- కార్మికుల పట్టుదలతో ఉత్పాదకత పెరుగుదల**



ఢిల్లీ, ఫిబ్రవరి 10 (మనప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్ డీ కుమారస్వామిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారం ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్ దిశపై సమగ్రంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతు, అలాగే కార్మికులుఉద్యోగుల అంకితభావం ఫలితంగా విశాఖ ఉక్కు కర్మాగారం లాభాల బాట పట్టిందని ముఖ్యమంత్రి వివరించారు. కష్టకాలాన్ని అధిగమించి ఉత్పాదకత పెరగడంతో పాటు ఆర్థిక స్థిరత్వం సాధించిందని పేర్కొన్నారు.విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు అన్ని విధాలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కర్మాగార అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, భవిష్యత్ పెట్టుబడుల విషయంలో కేంద్రంరాష్ట్రం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ భేటీలో స్పష్టం చేశారు



# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి డీజీపీ

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మన ప్రజాప్రతినిధి): రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలి టీల్లో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర పోలీసు శాఖ డీజీపీ రవి గుప్త తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం అదనంగా 3 వేల మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించామని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు, గస్తీ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, ఎలాంటి భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావివ్వకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



